రిటైర్డ్ పోస్ట్‌మన్ ఆత్మహత్య

ధర్మసాగర్, డిసెంబర్ 16 : క్యాతంపల్లికి చెందిన రిటైర్డ్ పోస్ట్‌మన్ పల్లెర్ల సుధాకర్ రెడ్డి(63) శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ధర్మసాగర్ సీఐ శ్రీధర్‌రావు కథనం ప్రకారం.. సుధాకర్‌రెడ్డి గ్రామంలో ఇటీవల వ్యవసాయ భూమి కొనుగోలు చేయగా సదరు వ్యక్తి రిజిస్ట్రేషన్ చేయలేదు. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవ్వరూ సమయంలో ఆయన ఉరి వేసుకున్నాడు. భార్య లలిత చూసి భర్తను వెంటనే దవాఖానకు తరలించే క్రమంలో మార్గమధ్యలో మృతిచెందాడు. దీనికి కారణమైన రాచకొండ జనార్దన్‌పై చర్యలు తీసుకోవాలని లలిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రక్తమోడిన రోడ్లు..

- వేర్వేరు చోట్ల రోడ్డు ప్రమాదాల్లో నలుగురి మృతి
- వేములవాడ వెళ్తుండగా ఇద్దరు..
- ఆగి ఉన్న ట్యాంకర్‌ను ఢీకొని ఒకరు..
- కారు ఢీకొని మరొకరు మృత్యువాత
- ముగ్గురికి తీవ్ర గాయాలు
- నాలుగు కుటుంబాల్లో విషాదం

రోడ్డు ప్రమాదాలు నలుగురి కుటుంబాల్లో విషాదం నింపాయి. వేర్వేరు చోట్ల జరిగిన ప్రమాదాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురు మృతిచెందారు. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

టేకుమట్ల/శంకరపట్నం, డిసెంబర్ 16 : కారును లారీ ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన కరీంనగర్ జిల్లా శంకర్‌పట్నం మండలం తాటికల్ శివారులో శనివారం తెల్లవారుజామున జరిగింది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఎంపెడు గ్రామానికి చెందిన మాడగొని శ్రావణ్(28) ట్యాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తన కారులో హైదరాబాద్ నుంచి వేములవాడ రాజన్న సన్నిధికి ఓ కుటుంబంతో కిరాయికి శుక్రవారం వెళ్లాడు. అక్కడ ఆ కుటుంబాన్ని దింపి, పార్కింగ్ చేసి వస్తానని చెప్పి, హనుమకొండలో ఉంటూ చదువుకుంటున్న పెద్దంపల్లి గ్రామానికి చెందిన తన బావమరిది బొల్లికొండ ఆకాశ్(20) వద్దకు వెళ్లాడు. శనివారం తెల్లవారు జామున సుమారు 2 గంటల ప్రాంతంలో ఆకాశ్‌తోపాటు పెద్దంపల్లి గ్రామానికి చెందిన మరో యువకుడు పైడిపల్లి రాకేశ్‌తో కలిసి వేములవాడుకు కారులో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ శివారులో వీరి కారును కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న శ్రావణ్, ఆకాశ్ అక్కడికక్కడే మృతి చెందారు. పైడిపెల్లి రాకేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న కేశవపట్నం ఎస్సై లక్ష్మారెడ్డి సిబ్బందితో కలిసి కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీసి, హుజూరాబాద్ దవాఖాన మార్చురీకి తరలించారు. గాయపడిన రాకేశ్‌ను కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లగా వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్‌కు తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మృతుల్లో శ్రావణ్‌కు వివాహం కాగా, చిన్న కుమారుడు ఉన్నాడు. కాగా, చేతికందిన యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతులను చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఈ మేరకు బాధిత కుటుంబాలను ఎంపీపీ రెడ్డిమల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్ల రవి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోటగిరి సతీశ్, సర్పంచ్ కొలిపాక రాజయ్య, నాయకులు ఆది రఘు, కొయ్యల చిరంజీవి, గంధం సారయ్య పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

వాటర్ ట్యాంకర్‌ను ఢీకొట్టిన బైక్

ఘటనా స్థలంలో సాంబరాజు మృతదేహం

ఖానాపురం : రోడ్డు పక్కన నిలిపిన వాటర్ ట్యాంకర్‌ను ద్విచక్రవాహనం ఢీకొని ఒకరు మృతిచెందగా ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని మంగళవారిపేట, బుధరావుపేట గ్రామాల శివారులోని రైతువేదిక సమీపంలో శనివారం జరిగింది. ఎస్సై మాధవ్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారిపేట గ్రామానికి చెందిన ఆబోతు సాంబరాజు(35) నర్సంపేట శివారులోని ఎంజేఆర్ మిల్లులో హమాలీగా పని చేస్తున్నాడు. రోజులాగే మిల్లులో పని చేయడానికి తన ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. గ్రామంలోని బస్టాండ్ సెంటర్‌కు రాగానే కొడ్తిమాట్‌తండాకు చెందిన యాదమ్మ, భద్రమ్మ అతడిని లిఫ్ట్ అడిగారు. వారిని బైక్‌పై కూర్చోబెట్టుకుని నర్సంపేటకు వెళుతున్నాడు. అయితే, బుధరావుపేట శివారు రైతులు జాతీయ రహదారిపై ధాన్యం ఆరబోసి అడ్డుగా రాళ్లను పెట్టారు. ఈ క్రమంలో రాళ్లపై నుంచి బైక్ వెళ్లడంతో అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. అక్కడే బుధరావుపేట పంచాయతీకి చెందిన వాటర్ ట్యాంకర్ రోడ్డుపైనే నిలిపి ఉండడంతో దానికి ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న సాంబరాజు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్‌పై ఉన్న యాదమ్మ, భద్రమ్మలకు సైతం తీవ్రగాయాలయ్యాయి. వారిని వెంటనే స్థానికులు నర్సంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సాంబరాజుకు భార్య మల్లికాంబ, కొడుకు, కూతురు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. కాగా, బుధరావుపేట పంచాయతీకి చెందిన వాటర్ ట్యాంకర్‌ను అధికారులు నిర్లక్ష్యంగా రోడ్డు పక్కనే నిలుపడంతోపాటు రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసి అడ్డుగా రాళ్లను పెట్టడం వల్లే సాంబరాజు మృతిచెందాడని ఆగ్రహించిన గ్రామస్తులు ప్రమాద స్థలంలోనే జాతీయ రహదారిపై గంటకుపైగా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్యా రమేశ్‌నాయక్, ఉపసర్పంచ్ ఉపేందర్, పైండ్ల యాదగిరి మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లే సాంబరాజు మృతిచెందాడన్నారు. అతడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. సంఘటనా స్థలానికి పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో రావాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై మాధవ్‌గౌడ్ సిబ్బందితో వచ్చి సాంబరాజు మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. సొసైటీ డైరెక్టర్ భూషబోయిన రాజు, మేకల రవి, బొల్లు మురళి, దూడయ్య పాల్గొన్నారు.

రాజమణి మృతదేహం

కారు ఢీకొని మహిళ..

మహాదేవపూర్ : కారు ఢీకొని మహిళ మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని సురారం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం.. సురారం గ్రామానికి చెందిన ముల్కల రాజమణి(45) వడ్ల పని నిమిత్తం ఐకేపీ సెంటర్‌కు వెళ్లి తిరిగి నడుచుకుంటూ ఇంటికి వస్తోంది. ఈ క్రమంలో అటుగా వస్తున్న కారు అతివేగంతో రామమణిని ఢీకొట్టగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కాగా, అతివేగంతో కారు నడిపిన డ్రైవర్ కుర్ర ప్రవీణ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

పోలీసు కమిషనరేట్ మహిళా ఉద్యోగికి వేధింపులు

- సీపీకి ఫిర్యాదు చేసిన బాధితురాలు
- వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

సుబేదారి, డిసెంబర్ 16 : ఉద్యోగ కోచింగ్ సమయంలో స్నేహం పేరుతో యువతిని పరిచయం చేసుకున్న యువకుడు తన వక్రబుద్ధిని చాటుకున్నాడు. అప్పులు ఉన్నాయని రూ.7లక్షల తీసుకొని, తిరిగి డబ్బులు ఇవ్వకుండా, తనను పెళ్లి చేసుకోవాలని యువతిని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు. అతడి బాధలు భరించలేక బాధిత యువతి పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళ్లితే.. గీసుగొండ మండలానికి చెందిన ఓ యువతి 2018లో హైదరాబాద్‌లో గ్రూప్ కోచింగ్ తీసుకుంటున్న సమయంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన చంద్రశేఖర్ పరిచయమయ్యాడు. యువతికి గ్రూప్-4 ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో పనిచేస్తుంది. ఈ క్రమంలో 2022లో అప్పులు ఉన్నాయని, తనకు ఉద్యోగం వచ్చిన తర్వాత తిరిగి ఇస్తానని చెప్పి, బాధిత యువతి నుంచి పలు దఫాలుగా రూ.7లక్షలు తీసుకున్నాడు. అలాగే, మెడలో ఉన్న బంగారు అభరాణాలు కూడా తీసుకున్నాడు. కొద్ది రోజుల తర్వాత ప్రేమిస్తున్నాను.. తనను పెళ్లి చేసుకోకపోతే చంపేస్తానని బెదిరించడమే కాకుండా అతడి దగ్గరి బంధువు ఆర్ఎస్సైతో బెదిరింపులు ప్రారంభించాడు. తనకు న్యాయం చేయాలని బాధితురాలు సీపీకి ఫిర్యాదు చేయడంతో, ఆయన ఆదేశాల మేరకు గీసుగొండ పోలీసు స్టేషన్‌లో ఈ నెల 13న చంద్రశేఖర్‌పై కేసు నమోదైంది. అయితే చంద్రశేఖర్‌కు సహకరించిన ఆర్ఎస్సై శ్రీనివాస్‌పై కూడా బాధితురాలు ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు నమోదు చేయకపోవడం విమర్శలు తావిస్తుంది. తనకు చంద్రశేఖర్ నుంచి రక్షణ కల్పించి, న్యాయం చేయాలని అధికారులను బాధితురాలు వేడుకుంటోంది.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

డిస్ట్రిక్ట్ గార్డ్స్ పనితీరు భేష్

సుబేదారి, డిసెంబర్ 17 : శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో డిస్ట్రిక్ట్ గార్డ్స్ పనితీరు బాగుందని పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మెచ్చుకున్నారు. కమిషనరేట్ కార్యాలయంలో శనివారం డిస్ట్రిక్ట్ గార్డ్స్ సిబ్బందితో ఆయన సమావేశమై మాట్లాడారు. డిస్ట్రిక్ట్ గార్డ్స్ విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది రోజూ వ్యాయామం చేయాలని, ఏదైనా సమస్య ఉంటే అధికారులకు చెప్పుకోవాలనానరు. కీలక సమయాల్లో వారి సేవలు వినియోగించుకుంటామన్నారు. సమావేశంలో క్రైమ్స్ డీసీపీ మురళీధర్, అదనపు డీసీపీ సంజీవ, ఏసీపీలు సురేశ్, నాగయ్య, ఆర్ఐలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

మెడనొప్పి వేధిస్తుందా..

★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214. NTW-323102

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315036

వ్యవసాయ భూమి అమ్మబడును

★3 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near: వంగపల్లి క్రాస్ రోడ్, గ్రామం: లక్ష్మిపూర్, పరకాల-హుజురాబాద్ హైవే, మం. కమలాపూర్, జిల్లా: హనుమకొండ. సెల్: 8121374317. NTW-00

కమర్షియల్ బిల్డింగ్ లీజు/ రెంటు

★హన్మకొండ-కరీంనగర్‌కు వెళ్లే మేన్‌రోడ్డు, చింతగట్టు R.T.O & O.R.R. కు దగ్గర 33x110 (3600 Sft.) ఓపెన్ కమర్షియల్ బిల్డింగ్ షోరూంలకు (2&4) Any కమర్షియల్ (గ్లాస్‌మార్ట్స్, పైపుల్స్, రెస్టారెంట్స్, హాస్పిటల్స్‌కు అనుకూలు) గలదు. Lease/ Rent కు ఇవ్వబడును. Cont. 9866324417. NTW-321477

LAND FOR SALE

★HNK-Hyd హైవే స్టేషన్ ఘన్‌పూర్ దగ్గర 3 Km. దూరంలో 1 ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి, బోరుమోటార్, చుట్టూ ఫెన్సింగ్, రైతుబంధు పడుతుంది, క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. 9346359654. NT-249

SCHOOL BUILDING SALE

★Running School Building for Sale in Armoor, District: Nizamabad, TS. Total Area 1600 Sq.yds., Total Slab Plinth Area 21000 Sft. Call: 7989918123. NT-313178

WANTED

jobs Apply Now!

★Wanted Male Councillor for our overseas consultancy (Experience Candidate will be preferred with attractive Salary). Cont: 8106349938, 9849248509. NTW-00

★మాస్టర్ పుట్‌వేర్, మండిబజార్, వరంగల్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. వెంటనే సంప్ర: M. అస్లాం, సెల్: 9700909950 NTW-321591

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830. NT-314474

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565